# ప్రత్యేక ఓటర్ జాబితా విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశం**

**ముఖ్య అతిధిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**






**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 27:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ పిలుపునిచ్చారు. పెద్దవంగర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులు, పార్టీ ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు ప్రతి ఇంటికి చేరుకుని సంబంధిత బి ఎల్ ఓ లు లతో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల వివరాల నమోదు, సవరణ, ధృవీకరణ కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలాధారం అని పేర్కొన్న ఆమె, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి అర్హ ఓటరు పేరు తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. నూతన సర్పంచులు, పార్టీ ముఖ్యనాయకులు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పోచారం గ్రామ బద్రు తండా ధారావత్ కోమా- రవిల కూతురు వివాహ వేడుక

**• హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నెమరుగోమ్ములు అరుంధతి.ప్రవీణ్ రావు**




**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 27:** మండలంలోని పోచారం గ్రామం బద్రు తండా నివాసి సీనియర్ నాయకులు దారావత్ కోమా. రవి కూతురు అశ్విని. దిలీప్ వివాహానికి వచ్చి వారికీ వారిని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకుంటూ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ,ఉపసర్పంచ్ ఎర్రగొర్ల రమేష్. సినియర్ నాయకులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు తంగేళ్లపెల్లి మల్లికార్జున చారి. వార్డ్ మెంబర్స్ కుమ్మరి రామ్మూర్తి. గద్దల యాకయ్య. పాక అనిల్. సాయిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్ల ర్యాలీని విజయవంతం చేయండి: టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 27:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కేకే కమిటీని వేసినందున ఉద్యమకారులను గుర్తించి నివేదికను ముఖ్యమంత్రి కి త్వరగా సమర్పించాలని కోరుతూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతగా 100 కార్లతో ఉదయం 11 గంటల కు చేవెళ్ల నుండి కొడంగల్ వరకు భారీ కార్ల ర్యాలీ కొనసాగు తుందని గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎన్నో కార్యక్రమాలు నిరసనలు శాంతియుత ర్యాలీలు చైతన్య యాత్రను పాదయాత్రలు రాష్ట్రంలోని నలుమూలలు 33 జిల్లాలు తిరుగుతూ ఉద్యమకారులను చైతన్య పరుస్తూ ఎందరో ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను మంత్రులను కలిసి వినతి పత్రాలను సమర్పించి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హామీతో మేనిఫెస్టోలో పెట్టించి ఆరు గ్యారెంటీలలో ఆరోగ్యారెంటీగా ఒప్పించి ఉద్యమకారులపై కేకే కమిటీని వేయించిన ఘనత ఉద్యమకారుల పోరం ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు గారిది అని ఆయన కృషి వల్లనే ఉద్యమకారులకు న్యాయం జరగబోతుందని తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమకారుల అంశం మరుగున పడిందని ఉద్యమకారులకు న్యాయం చేయాలని పట్టుదలతో ఉద్యమకారుల ఫోరం కృషి ఎంతో ఉందని ఈ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ రాష్ట్రంలోని నలుమూలల నుండి ఉద్యమకారులంతా కలిసికట్టుగా పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఉద్యమకారులకు న్యాయం జరిగేంత వరకు కమిటీ కాలయాపన చేయకుండా ఉద్యమకారులను గుర్తించి వారి హామీలను త్వరలో నెరవేర్చాలని ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతగా చలో కొడంగల్ యాత్రను చేయనున్నట్లు ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక ప్రకటనలో తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య నాయకులు బెడిద.లింగం గడ్డం యాదగిరి ఎండి ఇమామ్ సాబ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చలో కొడంగల్ బ్యానర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం




**తొలి అక్షరం/వలిగొండ జూన్ 27:** ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో జరిగే కృతజ్ఞత ర్యాలీ బ్యానర్ ను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేర్చినందుకు కేకే కమిటీని నియమించిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతిని ప్రతిహామీని నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ఉద్యమకారులు చేపట్టే కృతజ్ఞత ర్యాలీ కార్యక్రమం అభినందనీయమని ఫోరం నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభ వెంకట్ పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మల్ల మాధవి,ఉద్యమకారుల ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, కళ్లెం లక్ష్మారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, గౌరవ సలహాదారుడు బత్తిని సహదేవ్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు పల్సం సతీష్ గౌడ్ , గరిసె రవి,చిలుగూరి సత్తిరెడ్డి, కదిరేని స్వామి, బోడిగె సుదర్శన్,ఐటిపాముల పుష్ప, దండ మల్లికార్జున్, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల పెద్దయాదగిరి, చిన్న యాదగిరి, లక్ష్మయ్య,సందయ్య, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# బత్తిని అనిల్‌కృష్ణవేణి ఆత్మీయుల కుటుంబంలో శ్రీమిల్లి గణేష్‌అక్షయల కల్యాణ మహోత్సవం

**అందుబాటులో లేకపోవడంతో పట్టు వస్త్రాలు పంపించిన సీతామాలక్ష్మి**

**బత్తిని అనిల్ ద్వారా నూతన దంపతులకు శుభాకాంక్షలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 27:** మహబూబాబాద్ జిల్లా: నెల్లికుదురు మండలంఎర్రబెల్లిగూడెం (రామాయునిపురం) గ్రామానికి చెందిన బత్తిని కృష్ణవేణిఅనిల్ దంపతుల ఆత్మీయుల కుటుంబంలో జరిగిన శ్రీమిల్లి గణేష్‌అక్షయ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ సతీమణి శ్రీమతి సీతామాలక్ష్మి వ్యక్తిగత కారణాలతో వివాహానికి హాజరు కాలేకపోయారు.అయితే నూతన దంపతులను ఆశీర్వదిస్తూ, తన శుభాకాంక్షలకు ప్రతీకగా మాజీ ఎంపీటీసీ బత్తిని అనిల్ ద్వారా పట్టు వస్త్రాలను పంపించి ఆప్యాయతను చాటుకున్నారు. ఆమె తరపున బత్తిని అనిల్ వివాహ వేదికకు చేరుకుని వరుడు శ్రీమిల్లి గణేష్, వధువు అక్షయలకు పట్టు వస్త్రాలను అందజేసి, సీతామాలక్ష్మి శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందమయ దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. సీతామాలక్ష్మి చూపిన అభిమానానికి, ఆశీర్వాదాలకు వధూవరుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ద

వరుడు శ్రీమిల్లి గణేష్ తల్లిదండ్రులు లింగమ్మవెంకన్న, వధూవరుల బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, ఆహ్వానితులు వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జి అశోక్. గద్దల రాము. బడి తండ గ్రామపంచాయతీ టిఆర్ఎస్ అధ్యక్షులు భూక్య వీరన్న. వివిధ గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట పాల సంఘం చైర్మన్‌గా గోరిగే శేఖర్



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 27:** రామన్నపేట పాల సంఘం చైర్మన్ గా గోరిగే. శేఖర్ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది .నూతన డైరెక్టర్ గా కడగంచి పరమేశ డైరెక్టర్లు కడగంచి ఐలయ్య మిరియాల శంకరయ్య చిందం రమేష్ బండ కుమార్ బండ లింగస్వామి మోటి మల్లికార్జున్ మోటి వెంకటేశ్వర్లు కడగంచి ఈశ్వర్ ఎన్నుకోవడం జరిగినది.


తొలి అక్షరం
మా అక్షరమే మీ ఆయుధంగా
E-PAPER www.tholiaksharam.com
తెలుగు దినపత్రిక

## కళాశాల ప్రాంగణంలో ఫ్లెక్సీలు తొలగించాలి

తొలి అక్షరం/రామన్నపేట జూన్ 26:రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద ఎమ్మెల్యే గారి బర్తే ఫ్లెక్సీలు ఇప్పటివరకు తొలగించలేదని వచ్చే పోయే వాహనదారులకు ఇబ్బందికరంగా గాలి తో విరిగిపడికాలేజీ విద్యార్థుల పైన ప్రజల పైన పడితే ఏమని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఫ్లెక్సీలు తొలగించాలని బిఎస్పీ మండల అధ్యక్షుడు నకిరే కంటి నరేష్ కోరుతున్నారు

www.tholiaksharam.com
27 Jun 2026 - Page 4


# స్పందించిన అధికారులకు సహకరించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 27:** రామన్నపేట ప్రభుత్వ జూని యర్ కాలేజీ వద్ద ప్లేస్ తొలగించడం జరిగింది ప్రజల తరపున విద్యార్థుల తరపున తొలగించినందుకు పాలకవర్గానికి బీఎస్పీ మండల అధ్యక్షుడు నకరే కంటి నరేష్ ధన్యవాదాలు తెలియజేస్తున్నాడు

# నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**- మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలమేరకు**




**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 27:** పోచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధారావత్ కోమా- రవిల కూతురు వివాహ వేడుకలకు హాజరై అశ్విని-దీలిప్ నూతన వధూవరులు అశ్విని-దీలిప్ లను ఆశీర్వదించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు.ఐలయ్య ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్,సర్పంచ్ పానుగోతు కవిత ప్రదీప్,మాజీ సర్పంచ్ నూనావత్ బాలు,మాజీ ఉపసర్పంచ్ మొర్రిగడుదుల శ్రీనివాస్,గ్రామపార్టీ అధ్యకుడు కేశబోయిన కుమారస్వామి,కూకట్ల యాకన్న, కేశబోయిన రామరాజు,కేశబోయిన యాకన్న,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఓటర్లకు అవగాహన కార్యక్రమం కల్పించిన సర్పంచ్ సత్తయ్య యాదవ్

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 27:** రామన్నపేట మండలంకుంకుడుపాముల గ్రామంలో సర్ ప్రోగ్రామ్ లో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ సూపర్ వైజర్ వంశీ ముఖ్య అతిథులుగా పాల్గొని, గ్రామ ఓటర్లకు ఓటరు నమోదు ఫారమ్‌లను ఎలా నింపాలో, వాటిని ఎలా సమర్పించాలో క్షుణ్ణంగా వివరించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండి ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ విజయ లలిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



